# నేడు గజ్వేల్‌లో సిఎం కెసిఆర్, సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావులు

**దాఖలు చేయనున్న నామినేషన్ పత్రాలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు ఈనెల 9న బిఆర్ఎస్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయ నున్నారు. సిఎం కెసిఆర్ ఫాం హౌస్ నుంచి హెలికాప్టర్‌లో బయలు దేరి గజ్వేల్ పట్టణానికి చేరుకుం టారు. గజ్వేల్ ఐడిసి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలు దేరి కామారెడ్డికి వెళ్తారు. సిద్దిపేటలో మంత్రి తన్నీరు హరీష్ రావు సైతం నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. అటు సిఎం కెసిఆర్, ఇటు మంత్రి తన్నీ రు హరీష్‌రావులు సాదాసీదాగా నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారని పార్టీ శ్రేణులు తెలిపారు. ఇప్ప టికే సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు ఈనెల 4న సెంటిమెంట్ కొనాయిపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు**

**వర్గల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలకేంద్రమైన వర్గల్ శివారులో బుధవారం చో టుచేసుకుంది. గౌరారం ఎస్ఐ విజయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బంగ్లావెంకటాపూర్ గ్రామా నికి చెందిన ధారమైన నగేష్, ధారమైన నాగార్జున ఇద్దరు అన్నదమ్ములు శాకారం వద్ద గల డూపా యింట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం విధులు ముగించుకొని టిఎస్35 ఈ4166 నెంబర్ గల యమహా ఎఫ్‌జెడ్ వాహనంపై ఇంటికి వెళ్తున్న సమయంలో మెదక్ పట్టణానికి చెందిన షరీఫ్ అనే వ్యక్తి మద్యం మత్తులో ఎపి10 ఎన్8416 నెంబర్ గల ఆర్ఎక్స్ 100 వాహనంపై ఎదు రుగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో నగేష్, నాగార్జున, షరీఫ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. షరీఫ్ పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. ధారమైన నాగార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

దామోదర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరుతున్న దృశ్యం

## అందోల్ ఎమ్మెల్యేకు బిగ్‌షాక్

**బిఆర్ఎస్ నుంచి 280 మంది కాంగ్రెస్‌లోకి చేరిక**

**టేక్మాల్, నవంబరు 7, ప్రభాతవార్త:** టేక్మాల్ మండలం వెల్పుగొం డ, ఎల్లంపల్లి, పల్వంచ, గొల్లగూడెం గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో 280 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెల్పుగొండ గ్రామ నుండి 85 కుటుంభాలు ఎకదాటిగా వచ్చి కలువడం అందో ల్ ఎమ్మెల్యేకు బిగ్ షాక్ అనే చెప్పొచ్చు. ఈ సందర్భంగా గొల్లగూ డెం, పల్వంచ గ్రామల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను పక్క అమలు చేస్తుందన్నారు. హామిల గారడి చేస్తూ ప్రజలను మభ్య పెట్టడం బిఆర్ఎస్ పార్టికి అలవా టుగా మరిందన్నారు. అధికార ప్రభుత్వానికి ప్రజలు తగిన రితిలో వచ్చే ఎన్నికల్లో బుద్ది చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వెల్పుగొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు శివన్నగారి సంగయ్య, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు యోగేంధర్ మం డల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మూడ నర్సింలు, గ్రామ విశ్వ కర్మ అధ్యక్షులు కమ్మరి నారాయణలతో పాటు సుధాకర్, అబ్బని యాదగిరి, మానేయ్య,గంధం జయరాజ్ దుర్గయ్య, సత్యగౌడ్‌లం దరికి కాంగ్రెస్ పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్, మండల కో అప్ష న్ సభ్యులు మజర్, ఉప సర్పంచ్ ప్రేమ్‌కుమార్, నాయకులు కిశోర్, రశీంధర్, అబ్రం, సాగర్, పావయ్య, సేవాలాల్, శంకరప్ప, మల్లారెడ్డి, సత్యనారాయణలున్నారు.

## స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

**నర్సాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరిం గ్ కళాశాలలో బుదవారం స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ సందర్భంగా జిల్లాఎన్నికల అధికారి , కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్ట మైనా ఏర్పాట్లలో లోపాలు లేకుండా పటిష్ట పరచాలన్నారు.ఈ స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా సందర్శించి పరిశీలించారు. కౌం టింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కౌం టింగ్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదే శించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి తహశీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ ఫైజల్, మహమ్మద్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద ప్రతివాహనాన్ని తనిఖీ చేయాలి : కలెక్టర్

హైద్రాబాద్ ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**నర్సాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేసిన ఎపిఎస్‌టి,ఎస్ఎస్‌టి లో అప్రమ త్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కేంద్ర బల గాలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సాధారణ ఎన్ని కల కోడ్‌లో బాగంగా బుదవారం నర్సాపూర్ హైద్రాబాద్ రోడ్డు మార్గంలో గల మల్లన్న దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గల ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టీంలను జిల్లా కలెకర్ రాజర్షి షా సందర్శించి పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టీం లకు పలు సూచ నలు, సలహా లను ఇవ్వడం జరిగింది. ఈమేరకు ప్రతి వాహనాన్ని ఖచ్చితంగా తనిఖీ చేయాలన్నారు. చెక్ పోస్టుల వద్ద సిసి కెమెరా లు 24 గంటలు పని చేయాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కన బరచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాస్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరు లున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు

**మునిపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మార్కె ట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మన్నే నవాజ్, బేగరి మోహన్, బేగరి బాబు, అర్జున్‌లకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు.

# పెద్దవారిపై పోటీచేస్తే పెద్దవాళ్ళవుతారా

**- డికేలు వచ్చినా, పీకేలు వచ్చినా మా ఏకే 47 కెసిఆర్‌ను ఏం చేయలేరు**
**- ఐడిసి వద్ద హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి హరీష్‌రావు**

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** డికేలు వచ్చినా, పీకేలు వచ్చినా మా ఏకే 47 సిఎం కెసి ఆర్‌ను ఏమీ చేయలేరని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం సిఎం కెసిఆర్ నామినేషన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పట్ట ణంలో ఐడిసి భవన సముదాయం పక్కన ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గజ్వేల్‌లో ఈనెల 28వ తేదీన ఎన్ని కల ప్రచార ముగింపు సభను గజ్వేల్‌లో ఏర్పాటు చేయా లని పార్టీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 2014, 18లో ముగింపు సభ గజ్వేల్‌లో చేసుకున్నామని, రాష్ట్రంలో అద్భుతమైన విజయం సాధించామని, అదే ఆనవాయితీగా 28వ తేదీన బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. కెసిఆర్‌కు ఓటు వేసి రుణం తీర్చుకునేందుకు గజ్వే ల్ ప్రజలు ఎంతో ఆశగా ఎదిరిచూస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలనే కాదు ప్రజలు కోరని పనులను గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ పూర్తి చేశారన్నారు. కరువు పీడిత ప్రాంతమైన గజ్వేల్ నేడు కాళేశ్వరం జలాలతో సస్యశ్యామల మైంద న్నారు. గతుకుల గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా మార్చింది కెసిఆర్ కాదా అన్నారు. విద్యాలయాలకు, రిజర్వాయర్లకు నిలయంగా గజ్వేల్ మారిందన్నారు. దేశ విదేశ ప్రతిని ధులు గజ్వేల్‌కు వచ్చి ఇక్కడి అభివృద్ధిని మెచ్చుకుంటు న్నారని, రానున్న రోజుల్లో కొక కోలా, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్స్ ఏర్పాటు జరుగుతుందని, ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. గజ్వేల్ చరిత్రలో రానటు వంటి మెజార్టీ కెసిఆర్‌కు రాబోతుందని స్పష్టం చేశారు. లక్షకు పైగా మెజార్టీతో గజ్వేల్‌లో గెలిచి తీరుతామని శపథం చేశారు. కొందరు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శి స్తున్నారని, పెద్ద వారిపై పోటీ చేస్తే పెద్దవాళ్ళమవుతామని అనుకుంటున్నారని, కెసిఆర్‌కు సరితూగే నాయకుడు రాష్ట్రంలో మరెవరూ లేరన్నారు. జీవితాన్ని పనంగా పెట్టి తెలంగాణ సాధించారు, ఇంకెవరు పోటీ వచ్చినా అది నామమాత్రమే అన్నారు. కెసిఆర్ మా ముఖ్యమంత్రి అని గజ్వేల్ ప్రజలు గొప్పగా చెప్పుకుంటున్నారని, వేరే వాళ్ళు ఉంటే ఆ గౌరవం గజ్వేల్‌కు ఉంటుందా అని ప్రశ్నించారు. పక్క జిల్లాలు, నియోజకవర్గాల నుండి కిరాయి మనుషు లను తెచ్చుకొని షో చేయాల్సిన అవసరం మాకు లేదని, ఎక్కడ నుండి నిన్న జనం వచ్చారో ప్రజలందరికీ తెలుస న్నారు. మా పార్టీ కుటుంబసభ్యులే 25వేల మంది దాకా ఉంటారని అన్నారు. తెలంగాణ ద్రోహులంతా రాష్ట్రంలో ఏకమవుతున్నారని, షర్మిల కాంగ్రెస్ పార్టీకి, పవన్‌కళ్యాణ్ బిజెపికి మద్దతు పలుకుతున్నారన్నారు. ఆనాడు తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన శక్తులు నేడు కాంగ్రెస్, బిజెపి రూపంలో తెలంగాణపై దాడి చేసేందుకు కుట్ర చేస్తున్నా రన్నారు. రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలని చెప్పి ఇప్పుడు మాట మార్చాడని, నేను అలా అనలేదని బుకాయిస్తున్నట్లు తెలిపారు. అతను అన్న మాట వీడియోలో అందరూ చూశారని, అనుమానం ఉంటే గూగుల్ ఓపెన్ చేసి చూడాలన్నారు. 5 గంటల కరెంటు కావాలి అనే వాళ్ళు కాంగ్రెస్‌కు, 24 గంటల కరెంటు కావాలనుకునేవారు బిఆర్ఎస్‌కు ఓటు వేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నేడు నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా మంత్రి హరీష్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ వేసేందుకు కెసిఆర్ తన వ్యవ సాయ క్షేత్రం నుండి హెలీకాప్టర్‌లో గజ్వేల్‌కు చేరుకుం టారు. నామినేషన్ దాఖలుచేసిన అనంతరం అక్కడి నుండి నేరుగా హెలీకాప్టర్‌లో కామారెడ్డికి చేరుకొని అక్కడ నామినేషన్ వేస్తారు. అనంతరం అక్కడ నిర్వహించే బహి రంగసభలో పాల్గొంటారని మంత్రి హరీష్‌రావు పేర్కొ న్నారు.

సిఎం నామినేషన్ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున గజ్వేల్‌కు చేరుకునే అవకాశాలు ఉన్నాయి. మంత్రి వెంట ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యే డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, హౌజింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి అమరావతి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి ఉన్నారు.

ఎన్నికల పరిశీలికులు సోనామ్ టెన్సింగ్ భూటియను కలిసి పూల మొక్కను అందిస్తున్న సీపీ శ్వేత
సోనామ్ టెన్సింగ్ భూటియను కలిసి పూల మొక్క అంది స్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## సోనామ్ టెన్సింగ్ భూటియను కలిసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, సీపీలు

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో భాగంగా జిల్లా పోలీసు పరిశీల కులుగా విచ్చేసిన సోనామ్ టెన్సింగ్ భూటియను బుధవారం సీపీ శ్వేత, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ వేర్వేగా మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ ఎన్నికల సందర్భంగా పోలీసు శాఖ ద్వా రా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కాగా సీపీ శ్వేత ఎన్నికల నిర్వహించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్‌ఫోర్సుమెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు తదితర అంశాలను పరిశీలకులు సోనామ్ టెన్సింగ్ భూటియకు వివరించారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు విధిగా పాటించాలి

ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు చేస్తున్న కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 8, ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలు అధికారులు విధిగా పాటించాల్సిన అవస రం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కా న్ఫరెన్స్ ద్వార ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికా రులు, రిటర్నింగ్ అధికారి పరిధిలోని ఆయా బందాల అధికా రులతో ఎన్నికల నిర్వాహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ అధికారులకు ఎన్నికల నిర్వహణలో పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఈవీఎంల నిర్వహణపై, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ తదితర అంశాలపై అవగాహన అవసరం అన్నారు. నామినేషన్ ఉప సంహరణ పూర్తయిన తర్వాత అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాల ము ద్రణలో ఎలాంటి తప్పిదాలు ఉండకుండా చూసుకో వాలన్నారు. సి విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో డిస్పోజ్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో, మున్సి పాలిటీల్లోని ప్రతి వార్డులో సి విజిల్ యాప్‌పై పోస్టర్లను పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్‌నకు సంబం ధించిన డిఎస్పీ లు, ఆర్వోలు ఫైనలైజన చేసి నివేదిక ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని కలెక్టర్ సూచించారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష

**- కాంగ్రెస్,బిజెపిలకు ఓట్లు వేసి మోసపోవద్దు**
**-ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్**

నామినేషన్ పత్రాలు దాఖాలు చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, నవంబరు 8,ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు.బుధవారం రోజున హుస్నాబాద్ సమీకృత భవన కార్యాలయ సము దాయంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేకు నామినేషన్ పత్రాలను మాజీ మంత్రి,హుస్నాబాద్ ఎన్నికల ఇంచార్జీ ఇనుగాల పెద్దిరెడ్డి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌లతో కలసి దాఖలు చేశారు. అంతకు ముందు పట్టణంలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి దేవా లయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అదే సమయంలో అక్కడే ఉన్న హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యు లు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కరచాలనం చేసి కాసేపు ముచ్చటించారు. అనంతరం పార్టీ శ్రేణులు,నాయకులతో కలసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీగా ర్యాలీ నిర్వ హిస్తూ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంరతం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 ముందు,ప్రస్తుత పరిస్థితులను చూసి ఆలోచించి ప్రజ లు ఓట్లు వేయాలన్నారు.కల్లెబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఓట్లు వేసి మోసపోవద్దన్నారు. ఒకప్పు డు కరువు కాటకాలతో కొట్టుమిట్టాడిన హుస్నాబాద్ నియో జకవర్గం నేడు పచ్చటి పొలాలు కాలేదా ఆలోచించా లన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిలో నిలిపారన్నారు.రాష్ట్రంలో ముక్యమంత్రి కేసీఆర్‌తో పాటు తనను కూడా ఆశీర్వదించాలని కోరారు.బోయిన్‌పల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల నాయకుల్లో ఎన్నో ఏండ్లు పరిపాలిం చారు. కానీ ఏమాత్రం అభివృద్ధి చేయలేకపో యారన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తొమ్మిదేళ్లలో నియోజకవార్గన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశారన్నారు.మంచి మనసున్న నాయ కుడు సతీష్‌కుమార్ అని మరోసారి అధిక మెజా రిటితో గెలిపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రియల్టర్ భూస్వాములు స్థూపం భూములను వదిలిపెట్టాలి

**- సిపిఐ మావోయిస్టు వార్నింగ్**

**హుస్నాబాద్,నవంబరు8,ప్రభాతవార్త**

హుస్నాబాద్ ప్రాంతంలోని అమరవీరుల స్థూపం అడుగులోని పేదలభూములను అక్రమంగా కొనుగోలు చేసి ఆ భూములను అధిక లాభాలకు విక్రయించాలని చూస్తున్న భూముల విషయం లో సిపిఐ మావోయిస్టులు అల్టిమేటం జారీ చేస్తూ తక్షణమే అట్టి భూములను విడిచిపెట్టాలని హెచ్చరికలు ఒక లేఖలో జారీ చేసింది.ఈ విషయంపై బుధవారం విడుదల చేసిన ఒక ప్రక టనలో జెఎండబ్ల్యుపి పేరిట ఒక లేఖను మావోయిస్టు పార్టీ విడుదల చేసింది.గతంలో అనాడు నక్సల్బరీ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులుజగిత్యాల,సిరిసిల్ల జైత్రయాత్ర లో అమరులయ్యారని వారిని స్మరిస్తూ హుస్నాబాద్ పట్టణంలో అమరవీరుల స్థూపంను సిపిఐ మావోయిస్టు పార్టీ నిర్మించారని వివరించింది.ప్రస్తుతం ఈ ప్రాంతంలో నక్సల్స్ కదలికలు లేవని భ్రమించిన ఇక్కడి రియల్టర్లు అయిన భూభూస్వాములు అమరుల భూములను కొనుగోలు చేసి ఇపుడు విక్రయించేందుకు ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించింది.ఇట్టి భూములను అనాడు డిఎస్పి రాంచంద్రారెడ్డి నక్సల్స్‌కు నాలుగు ఎకరాల భూమిని ఇచ్చారని ఇట్టి భూములను రాంచంద్రారెడ్డి కుమా రుడు రాజేశ్వర్‌రెడ్డి భూస్వాములకు విక్రయించారని ఈభూము లను విక్రయిస్తే సిపిఐ మావోయిస్టు పార్టీ చూస్తూ ఊరుకో బోదని హెచ్చరిస్తూ ఈ భూస్వాముల పేర్లను ప్రకటంచింది. ఇందులో కాంతాల రాజేందర్‌రెడ్డి,అబ్బరబోయిన సహదేవ్, మాజీ పట్వారీ బాబూరావ్,క్యాస రాము,సన్న శ్రీను,కొండూరి శ్రీకాంత్,బెజుగం శ్రీనివాస్.గుండా శ్రీను,కొత్త శ్రీనులతో పాటు మరో ప్రభుత్వ అధికారి ఉన్నట్లు తమకు పక్కా సమాచా రముందని తక్షణమే ఈ అక్రమ వ్యాపారులు ఈ స్థలాన్ని పదిలివేయానలి హెచ్చరిస్తూవదలని పక్షంలో ప్రజల సమక్షంలో వారికి శిక్ష తప్పదని హెచ్చరించింది.

# యువత జీవితాలతో కేసిఆర్ చెలగాటం

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లతో దామోదర్ రాజనర్సింహ

**ఏకంగా పదిహేనుసార్లు టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకు పేపర్ లీకులు, కేసులతో ఉద్యోగాల భర్తీకి బ్రేకులు జోగిపేట యువగర్జనసభలో మాజీ ఉపమఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ**

**జోగిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుద్యోగ యవత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, తెలంగాణ వస్తే బతుకులు మారతాయని ఆశించిన యువతకు తెలంగాణ రాష్ట్రంలో నిరాశే మిగిల్చారని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారంనాడు జోగిపేటలోని క్లాక్‌టవర్ వద్ద చేరికల సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకంగా పబ్లిక్ సర్వీస్‌కమీషన్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రం పదిహేను సార్లు లీకైన చరిత్ర కేసిఆర్ పాలనదని విమర్శించారు. పేపర్‌లీకులు, కేసులతో తెలంగాణ యువకులకు తీరని అన్యాయం చేస్తుందీ కేసిఆర్ ప్రభుత్వమని ఆయన విమ ర్శించారు. తెలంగాణకు కేసిఆర్ మరో నియంతలా మారాడని, ప్రజా సంక్షేమం ఆయనకు పట్టదని ఎద్దేవా చేశారు. కేసిఆర్ హయాంలో తెలంగాణ ప్రజానీకానికి జరుగుతున్న అన్యా యాలను వివరించారు. యువత ఆలోచించాలని, రాష్ట్రంలో జరుగుతున్న ఆన్యాయాలపై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలంటే జాతరనో, పండగనో కాదని, తమ భవిష్య త్తును నిర్ణయించుకునే ఏకైక మార్గమని ఆయన పేర్కొన్నారు. పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, నిరంతరం పేదల సంక్షేమాన్ని పట్టించుకునేది కాంగ్రెస్సే అని ఆయన అన్నారు. ఇక్కడకూడా ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజల సంక్షేమంకోసం సోనియా గాంధీ ప్రకటించారని, తాము అధికారంలోకి రాగానే అవన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. రైతాంగాణానికి రుణమాఫీ అని ఆశచూపి అందులో కేవలం వడ్డీకూడా పూర్తిగా మాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీ అంటే అసలు, వడ్డీతో సంబంధం లేకుండా పూర్తిగా మాఫీ చేయాలని, ఆ వడ్డీకూడా ఇప్పటికీ చాలామందికి మాఫీ కాలేదన్నా రు. ఇంతటి ఘోరమైన పాలన తెలంగాణలో కొనసాగుతుందని, దీనికి చరమగీతం పాడాల్సిన బాధ్య యావత్ తెలంగాణ ప్రజానీకంపై ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ లోని యవత మేల్కొని బిఆర్ఎస్ పాలనలో జరుగుతున్న అన్యాయాలగూర్చి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట కౌన్సిలర్లు చిట్టిబాబు, డాకూరిశంకర్, రంగ సురేష్‌గుప్త, సురెందర్‌గౌడ్, హరిక్రిష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అందోలు-జోగిపేటకు చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొరబోయిన నాగరాజు(నాని), దుర్గేష్, చందర్‌నాయక్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి రాగా, వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. వీరితోపాటు కాంగ్రెస్‌లో చేరినవా రిలో జోగిపేట బిజెపి అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌కూడా ఉన్నారు.

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** 5 యేండ్ల పాటు సిద్దిపే ట అభివృద్ధిపై మీ ముందు పరీక్ష రాసిన అ మార్కు లు వేసే నిర

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తుమ్మల పాండురంగారెడ్డి

## బిఆర్ఎస్ వెంటే యువత

**మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, నవంబర్ 8 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు సాయి భగవాన్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీకి చెందిన యువకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజు, కల్పన ఉపేందర్‌రెడ్డి, కవిత శ్రీనివాస్‌రెడ్డి, టెంపుల్ చైర్మన్ తులసిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భారత యువజన చైతన్య పార్టీ తరపున నామినేషన్ వేసిన రోహిత్‌కుమార్**

నామినేషన్ వేస్తున్న రోహిత్‌కుమార్

**మెదక్ అర్బన్, నవంబర్8 ప్రభాతవార్త:** భారత యువజన చైతన్య పార్టీ తరపున వనపర్తి రోహిత్ కుమార్ నామినేషన్ వేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ఎలక్షన్ ఏజెంట్ వనపర్తి వెంకటేశం, భాను యాదవ్, చందు, ఇమ్రాన్, భీమేష్‌లు బలపరిచారు.

## గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**మనోహరాబాద్, నవంబర్ 8 ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమైందని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ సర్పంచి నత్తి మల్లేష్ ముదిరాజ్, మనోహరాబాద్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేందర్‌లు అన్నారు. బుధవారం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో బీజేపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నాగరాజు, కుమ్మరి కృష్ణ, ప్రభాకర్‌గౌడ్, సాయిబాబా, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

నర్సాపూర్‌కు తరలి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**కొల్చారం, నవంబర్ 8 ప్రభాతవార్త:** నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్, నేత శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్‌లో నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీగా పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. అంతకుముందు బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై జయహో కాంగ్రెస్.. ఆవుల రాజిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి నర్సాపూర్‌కు తరలివెళ్లారు. రంగంపేట, ఎనగండ్ల, సంగాయిపేట, కోనాపూర్, తుక్కాపూర్, మాందాపూర్, చిన్నఘనపూర్, రాంపూర్, కిష్టాపూర్, అంసానిపల్లి, కొంగోడ్, జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, కొల్చారం తదితర గ్రామాలు, తండాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు మహేశ్వర్‌రెడ్డి, సయ్యద్ అక్రమ్, చింతల బాలరాజ్, ఆశన్నగారి శ్రీశైలం, జనార్ధన్‌రెడ్డి, గోవర్ధన్, మధుసూదన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రూప్లా నాయక్, జలాల్‌పూర్ లక్ష్మయ్య, రాంపూర్ సర్పంచి రాంరెడ్డి, రవీందర్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, గాజుల ఖలీమ్, సమీర్, గొండ కృష్ణ, రంగంపేట సర్పంచి పట్లూరి రాంరెడ్డి, సిద్దాగౌడ్, శేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అంజాగౌడ్, వెంకటేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు ఖాయం

మాట్లాడుతున్న గంగాధర్‌రావు

**చిన్నశంకరంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయం అని పార్టీ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు అన్నారు. బుధవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ బారాస పార్టీ మరోసారి అధికారంలోకివచ్చి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని, కేసీఆర్‌తో పోట్లాడి మరి ప్రత్యేక నిధులు తెచ్చారని, మరోసారి నియోజకవర్గ ఓటర్లు ఎమ్మెల్యేకు గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, రాదాకిషన్‌రావు, రమేష్‌రావు తదితరులున్నారు.

## భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**కొండపాక, నవంబర్ 8, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం మధిర కోలోనివంపు, కాకుల గడ్డకు చెందిన బిజెపి కార్యకర్తలు బుధవారం రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా బందారం గ్రామం నుండి ర్యాగల దుర్గయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి నుండి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహా ్వనించారు.

లకుడారం నుండి బిఆర్ఎస్ చేరుతున్న వివిధ పార్టీ నాయకులు

# బిఆర్ఎస్ సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

**బిఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

మాట్లాడుతున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, నవంబర్ 8 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను మళ్లీ గెలిపిస్తాయని నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునితాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం యశ్వంత్‌రావుపేట, మంగళపర్తి, జిలాల్‌పూర్, జలాల్‌పూర్ తండా, అక్కంపల్లి, ధర్మారం, అందుగులపల్లి, మంగళపర్తి తండా, యశ్వంతరావుపేట తండా, కుకునూర్, దామరాంచ, మానెపల్లి, మహమ్మద్‌నగర్ తండా, రెడ్డిగూడెం తదితర గ్రామాల్లో నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ప్రజలు ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీఆర్ఎస్ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమన్నారు. గ్రామ గ్రామాన, గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తమ విజయం తథ్యమన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి ఓటు వేయాలన్నారు. ఆడబిడ్డనైన తనకు ఓటువేసి ఆశీర్వదించాలన్నారు. పలు గ్రామాల్లో వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లోకి చేరారు. ప్రతిపక్షాలు విష ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు గమనిస్తున్నారని, వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారన్నారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశం, అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గాలి అనిల్‌కుమార్

## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా అనిల్‌కుమార్ నామినేషన్ దాఖలు

**నర్సాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. నర్సాపూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఆర్డీవో, రిటర్నింగ్ అధికారులకు తన నామినేషన్ పత్రం దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తప్పకుండా తనకు అవకాశం ఇస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిసురేశ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్‌రెడ్డి, మల్లేషం, అశోక్, ఉదయ్‌కుమార్, సంగసాని నర్సింగరావు, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, భరత్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తునికిఖాల్సాలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

తునికిఖాల్సాలో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు

**వర్గల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని జెడ్పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు నాగరాజు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండలంలోని తున్కిఖాల్సా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సంధ్య జానీ, మండల బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్, ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీరామ్ నర్సింలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సబ్బండ కులాలను ఆదుకున్న ఘనత కెసిఆర్‌దే

**ములుగు, నవంబర్ 8 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సబ్బండ కులాలను ఆదుకున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని, రాష్ట్రంలో హనుమంతుని గుడి లేని ఊరులేదు, కెసిఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని ములుగు మండల ఎన్నికల ఇన్‌ఛార్జి డాక్టర్ పెరియాల రవీందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం లక్ష్మక్కపల్లి, చిన్నతిమ్మాపూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నర్సింలు, హంస మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, జెడ్పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు జుబేర్‌లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామానికి వెళ్ళినా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజల స్పందనను చూస్తుంటే ఎన్నికల్లో కెసిఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ వచ్చే విధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, ఎంపిటిసి లింగ నవ్యశ్రీ రాజేందర్‌రెడ్డి, హరిబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గణేష్‌గుప్త, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు బాపిరెడ్డి, నిమ్మకాయల గణేష్, తిరుపతినాయక్, మండల బిసిసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గామిడి వెంకట్‌రెడ్డి, చికెన్ బాల్‌రెడ్డి, విలాసాగర్, బాలరాజు, నగేష్ పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమైందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బిజెపిలకు ఓటు వేస్తే చీకట్లేనని, గజ్వేల్ అభివృద్ధి వెనుకబడడం ఖాయమన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్‌కు ఓటువేసి కెసిఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కృష్ణాగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి,సమన్వయ సమితి సభ్యుడు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, పండరి రవీందర్‌రావు, దయాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నమల్లయ్య, రఘుపతిరెడ్డి, సర్పంచ్ బాపిరెడ్డి, నాయకులు రమేష్‌గౌడ్, బురాన్, సాజిద్, బాలమణి, సత్తిరెడ్డి, రవీందర్‌గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని ప్లాస్టిక్

**హుస్నాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :**

పర్యావరణానికి హాని ప్లాస్టిక్ అని శానిటరీఇన్స్ పెక్టర్ ఎల్లం అన్నారు. బుధవారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్ పెక్టర్ తమ సిబ్బందితో కలసి స్వచ్ఛ దివాలి శుబ్ దీవాలి కార్యక్రమంలో భాగంగా వాణిజ్య,వ్యాపార సంస్థల యాజమాన్యాలతో పాటు పలు వార్డుల్లోని ప్రజలకు వల్ల జరిగే అనర్థాలతో పాటు ప్లాస్టిక్ నిషేదం,పర్యావరణ కాలుష్యం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జాలిగం శంకర్,ఎనన్విరాన్‌మెంట్ ఇంజీనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్లు మమత, వెంకటేష్, సువార్త, మమత, జయశ్రీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

## బిఆర్ఎస్‌కు ఓటువేసి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి**

**హవేళిఘనపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల కరపత్రాలను కార్యకర్తలతో కలిసి ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పనిచేసిన గుర్తింపు పొందకపోవడంతో కలత చెందిన కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలను మేలు చేసే విధంగా ఉండడంతో బిఆర్ఎస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 119 సీట్లకు గాను 50 సీట్లను అమ్ముకోవడం పట్ల కలత చెందానని, కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తే చివరకు మోసపోయానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చెన్నగౌడ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్యరెడ్డి, ఉప సర్పంచి మోహన్‌గౌడ్, నాయకులు వార్డు మెంబర్ శేఖర్, మేకల సాయిలు, రామచంద్రారెడ్డి నరేందర్‌రెడ్డి, పోచయ్య కిష్టయ్య, శ్రీనివాస్,కిరణ్‌గౌడ్, శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో యువత కీలకపాత్ర వహించాలి : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, నవంబర్ 8,ప్రభాతవార్త:** నాడు తెలంగాణ ఉద్యమంలో, నేడు బంగారు తెలంగాణ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీకి చెందిన యువకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అప్జల్, గూడెం సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఐదు నామినేషన్లు దాఖలు

ఆర్‌వోకార్యాలయంలో నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి

**నర్సాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఎన్నికలకు నామినేషన్లపర్వం కొనసాగుతుంది. నర్సాపూర్‌లోని ఆర్ఓ కార్యాలయంలో బుధవారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్ఓ శ్రీనివాసులు, డిఎఓ సదానందం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున గాలి అనిల్‌కుమార్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో ఉన్న వాకిటి సునీతాలక్ష్మారెడ్డి తరపున ఆమె సోదరుడు శ్రీనాథ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా కాంగ్రెస్ పార్టీ తరపున ఆవుల రాజిరెడ్డి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. కాగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్ తరపున ఆయన సతీమణి రాజమణి మురళీయాదవ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఇప్పటి వరకు నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి మొత్తం 7 నామినేషన్‌లు దాఖలయ్యాయని వారు వెల్లడించారు. కాగా ఈనామినేషన్‌ల పర్వం ఈ నెల 10 వరకు కొనసాగుతుందని ఆర్‌వో శ్రీనివాసులు, డిఎవో సదానందం లు తెలిపారు.

## రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారు

**-ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి**

**గజ్వేల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతు ఆత్మహత్యలు, ఆకలిచావులు లేవన్నారు. పది సంవత్సరాల సిఎం కెసిఆర్ పాలనలోనే 50 సంవత్సరాల అభివృద్ధి చేశారని, అందుకు నిదర్శనం గజ్వేల్ నియోజకవర్గమే అన్నారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని, గతంలో ఎన్నడూలేనివిధంగా పంటలు పండాయని, గజ్వేల్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా పంటపొలాలతో కళకళలాడుతున్నాయన్నారు. సిఎం కెసిఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గంనుండి భారీమెజార్టీతో గెలిపించాలన్నారు.

## కెసిఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం

**-గజ్వేల్‌లో భారీ బైక్ ర్యాలీ**

గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**గజ్వేల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుండి లక్షకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిపించితీరుతామని బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 500బైక్‌లతో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ప్రధాన వీధులగుండా బైక్ ర్యాలీ నిర్వహించి సిఎం కెసిఆర్‌కు ఓటు వేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో సిఎం కెసిఆర్ అభివృద్ధి చేశారని, గజ్వేల్ ప్రజలు కెసిఆర్‌ను గెలిపించి రుణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, బాలమణి, రజితగౌడ్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పంబాల అర్చన శివకుమార్, నాచారం ఆలయ కమిటీ డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, కదుల్ల ఎల్లేశం, 3వ వార్డు అధ్యక్షుడు మల్లేశం, కన్నాయాదవ్, కుర్రె కరుణాకర్‌రెడ్డి, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు మర్రి స్వామి, ప్రజ్ఞాపూర్ యూత్ అధ్యక్షుడు కాటు కళ్యాణ్, కుర్రె సాయిరెడ్డి, గుండు మల్లేశం, చంద సందీప్, నరేష్, కాన్గుల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

**గజ్వేల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** మంత్రి హరీష్‌రావు సమక్షంలో గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన 60 మంది యువకులు బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి హరీష్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం యువకులు కృషి చేయాలన్నారు. సిఎం కెసిఆర్‌ను గెలిపిస్తే కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, నాచారం దేవాలయ కమిటీ డైరెక్టర్ భీమప్ప, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన యువకులతో మంత్రి హరీష్‌రావు

కొండపాకలో కేసీఆర్‌కు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొండపాక, నవంబర్ 8, ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన కేసీఆర్‌ను ఓటువేసి గజ్వేల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించ



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కొమురవెల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గురువన్న పేట గ్రామశాఖ అధ్యక్షులు బ్రహ్మోండ్లపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారికి ప్రతాప్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బచ్చల రమేష్, జిల్లా కుమారస్వామి,బచ్చల ఉపేందర్,పుట్ట గణేష్, పుట్ట సంతోష్, బరిగే కొండయ్య, అన్నబోయిన బాలయ్య, అన్నబోయిన రాజు,దసరాపు దేవేందర్, బండారి నర్సయ్య, ఏలా సిద్దులు, బోయిని హరీష్, దసరాపు కనకయ్య, బండారి బాలనర్సు, కొల్లే శ్రీకాంత్‌లు ఉన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బుడిగే ఐయిలేనిగౌడ్, బుడిగే అశోక్‌గౌడ్, జిల్లా సంపత్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో హ్యాట్రిక్ సిఎం కెసిఆర్

**బిఆర్ఎస్‌వి జాతీయ నాయకులు మెరుగు మహేష్**

బిఆర్ఎస్‌వి జిల్లా నూతన అధ్యక్షుడు యాదగిరిని సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హ్యాట్రిక్ సిఎం కెసిఆర్ అని..నంబర్‌వన్ మెజార్టీతో గెలిచేది మంత్రి హరీష్‌రావేనని బిఆర్ఎస్‌వి జాతీయ నాయకులు మెరుగు మహేష్ అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపల్లిలో బుధవారం నిర్వహించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో విద్యార్థి,యువత కోసం కెసిఆర్ శిక్షణ కేంద్రం పేరుతో ప్రత్యేక ఉద్యోగ శిక్షణ ఇప్పించారని తెలిపారు. విద్యా సంస్థల ఏర్పాటుతో సిద్దిపేట విద్యా హబ్‌గా మారిందని విద్యార్థి, యువత మంత్రి హరీష్‌రావు వెంటే ఉంటారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు లక్ష 50 వేల మెజార్టీ అందించడమే బిఆర్ఎస్‌వి లక్ష్యమన్నారు. బిఆర్ఎస్ జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డి యాదగిరి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావును గతంలో కంటే బంపర్ మెజార్టీతో గెలిపించడానికి సైనికుల్లా బిఆర్ఎస్‌వి విభాగం పనిచేస్తుందన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా బిఆర్ఎస్‌వి అధ్యక్ష పదవి అప్పగించిన మంత్రి హరీష్‌రావు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జాతీయ నాయకులు మెరుగు మహేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా నూతన బిఆర్ఎస్ అధ్యక్షులు యాదగిరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు శ్యామ్, రా ంమోహన్, భిక్షపతినాయక్, మహిపాల్‌గౌడ్, రవి, పర్శరాములు, రాజు, శ్రీకాంత్, నరేష్, విజయ్, సతీష్, శేఖర్, శ్రావణ్‌గౌడ్, బాలింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని కలిసిన బైరి శంకర్‌ముదిరాజ్

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** హైదారాబాద్‌లో జరిగిన బిజెపి బీసీ గర్జన సమావేశంలో భాగంగా మూలాకత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీని బిజెపి నాయకులు బైరి శంకర్‌ముదిరాజ్ కలిసి మూలాకత్ తెలిపారు.ప్రధాని మోడీని కలవడం ఎంతో సంతోషంగా ఉందని బైరి శంకర్‌ముదిరాజ్ తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అత్యధిక సీట్లు సాధించి అధికారం లోకి వస్తుందన్నారు. అలాగే త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లోనూ ప్రధాని మోడీ నాయకత్వంలో మరోసారి బిజెపి విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రధాని మోడీ దేశంలో హ్యాట్రిక్ విజయం సాధించి తీరుతారన్నారు.

## హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీని ఓడించండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

మాట్లాడుతున్న అందే అశోక్

**చేర్యాల, నవంబర్ 8,ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసంచేసి అధికారంలోకిరావాలని చూస్తోందన్నారు. 10సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని నోటిఫికేషన్లు వేసి పేపర్ లీకులు చేశారని, ప్రాజెక్టులు కడితే పిల్లర్లు కుంగిపోతున్నాయని విమర్శించారు. సమావేశంలో ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహాచారి, సీనియర్ నాయకుడు పోలోజు నర్సయ్య తదితరులు ఉన్నారు.

## చేర్యాల పట్టణంలో పల్లా ఇంటింటా ప్రచారం



పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**చేర్యాల, నవంబర్ 8, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం పార్టీ కార్యకర్తల, నాయకుల, మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోఉన్న సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని హామి ఇచ్చారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అనేక నిధులు తెస్తానని మీరు ఆశీర్వధిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో మండల శ్రీరాములు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సతీష్, నాయకులు శివగారి అంజయ్య, చింతల పర్శరాములు, పచ్చిమడ్ల సిద్ధిరాములు, యాట భిక్షపతి, తాండ్ర సాగర్, చింతల కొండయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన రాయవరం నర్సింలు ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న శివాజీ యూత్ సభ్యులు మృతుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజులశ్రీరాములు, ఎంపిటిసి గోలి నరేందర్, శివాజీ యూత్ సభ్యులు సుధాకర్, చంద్రం, కనకయ్య, నర్సింలు, ప్రశాంత్, రాజు, గోపాల్, సాయి, అనిల్, రాజు, నరేష్, ఖాసీం పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామస్థులు ఎవరూ ఓట్లను అమ్ముకోరు

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** కొత్తపేట గ్రామానికి చెందిన ప్రజలు ఎవరూ ఓట్లను బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు అమ్ముకోరని, స్వచ్ఛందంగా నచ్చిన నాయకులకు ఓట్లు వేస్తామని కొత్తపేట గ్రామానికి చెందిన కొందరు ప్రజలు అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రజలు, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు తీర్చినందుకు బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తామని సోమవారం ఏకగ్రీవ తీర్మానం కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ప్రజలను ప్రలోభాలకు గురిచేసి దొంగ సంతకాలు చేసి గ్రామంలో సగం మంది ప్రజలకు తెలియకుండానే బిఆర్ఎస్‌కు మద్దతుగా గ్రామం ఉంటుందని ఏకగ్రీవ తీర్మానం చేశారని, అలా చేసిన దొంగ తీర్మానానికి మాకు ఎలాంటి సంబంధంలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో అన్ని పార్టీలు ఉన్నాయని, అన్ని పార్టీలకు సంబంధించిన ప్రజలు ఉన్నారని, వారికి ఇష్టం వచ్చినట్లు ఓట్లు వేస్తారని, ఎవరు కూడా బిఆర్ఎస్‌కు ఓటు అమ్ముకోరన్నారు. గ్రామానికి చెందిన బిజెపి నాయకులు దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువ శాతం ఉన్న ముదిరాజ్‌లు, ఇతర కులాల ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో లేరని, గ్రామంలోని ఎంతోమంది రైతుల భూ సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని, కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎన్నో ఏళ్ళుగా సాగు చేస్తు కబ్జాలో ఉన్న రైతులకు కాకుండా వేరే వారికి పట్టాలు ఇప్పించారని, అందువల్ల నిజమైన రైతులు నష్టపోయారని, అలాంటి పార్టీకి ఓట్లు వేసే పరిస్థితిలో లేమని, ఈటల రాజేందర్‌కు, బిజెపి పార్టీకి మా మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జంగ రాజు, గ్రామస్తులు తుమ్మల నర్సింలు, రాంచంద్రయ్య, రాంచంద్రం, పొన్నాల నర్సింలు, సత్యనారి, తుమ్మల సత్యనారి, కనకయ్య, జంగ యాదగిరి, జి.రాణి, లక్ష్మి, యాదమ్మ, పోచమ్మ, లావణ్య, నర్సవ్వ, ముదిరాజ్ కుల పెద్ద మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### దొంగ సంతకాలతో బిఆర్ఎస్ నాయకుల ఏకగ్రీవ తీర్మానం

మాట్లాడుతున్న కొత్తపేట గ్రామస్థులు



మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## అన్ని రంగాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**తొగుట, నవంబర్ 8, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటీవరకు అన్నిరంగాల్లో విఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం వెంకట్రావుపేట, చందాపూర్, రాంపూర్, లింగంపేట గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి నేటీ వరకు నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగుపెట్టించానని తెలిపారు. తాను గెలిచిన తక్కువ సమయంలోనే మండలంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రోడ్లు వేయించానని తెలిపారు. బిఆర్ఎస్ 10 యేండ్ల పాలనలో పేదలక ఒరగబెట్టిందేమిలేదన్నారు. రెండు మార్లు సిఎం కెసిఆర్ ఎన్నికల్లో చేతగానీ హామీలు ఇచ్చి ఓట్లుదండుకుని గద్దెనెక్కారు తప్ప హామీలను మాత్రం అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజ్‌లు ఉంటే ఏ ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదన్నారు. పల్లెల్లో మద్యం ఏరులై పారుతుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రం,విభీషణ్‌రెడ్డి, నరేష్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, నరసింహారెడ్డి, పరమేష్, నరసింహులు, శ్రీకాంత్‌రెడ్డి, అంజనేయులు,రమేష్, హరీష్‌గౌడ్, వినోద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఆరు నామినేషన్లు దాఖలు

నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి దృశ్యం

**హుస్నాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ శాసనసభ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు బుధవారం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి,ఆర్డీవో జెన్‌షాలోమ్ తెలిపారు. ముందుగా అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒడితల సతీష్‌కుమార్‌తో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ధర్మస్వరాజ్ పార్టీ నుండి బోయిని సదన్‌మహారాజ్,విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున కొంగటి సందీప్‌తోపాటు స్వతంత్ర్య అభ్యర్థులుగా దేవసాని తిరుపతిరెడ్డి,అబ్బురబోయిన రాజ్‌కుమార్‌లు నామినేషన్ పత్రాలు దాఖాలు చేసినట్లు తెలిపారు.

## ఉద్యోగాల కల్పన బిజెపితోనే సాధ్యం

మాట్లాడుతున్న రమేష్‌యాదవ్, సురేష్‌గౌడ్

**ములుగు, నవంబర్ 8 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో రాక్షస పాలనను అంత మొందించడానికి యువత ముందుకు వస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు రమేష్‌యాదవ్, నాయకుడు సురేష్‌గౌడ్ పేర్కొన్నారు.ములుగు మండలంలోని వివిధ పార్టీలకు చెందిన యువకులు బుధవారం రమేష్‌యాదవ్, సురేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేశారని అన్నారు. ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఉద్యోగాలు రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులు అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కెసిఆర్‌పై ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సిఎం కెసిఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

**మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ పాలనలోనే గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధిచెందాయని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇప్పలగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిఎం కెసిఆర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మర్కుక్ మండలాన్ని అభివృద్ధి, సంక్షేమంలో జిల్లాకే ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రసన్న సుధాకర్‌రెడ్డి, అచ్చంగారి భాస్కర్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, మాజీ ఎంపిటిసి రాజేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రాందాస్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, ప్రవీణ్‌చారి, నాయకులు అంజిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇప్పలగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

చిన్నతిమ్మాపూర్‌లో బిఆర్ఎస్‌లో చేరుతున్న బిజెపి కార్యకర్తలు

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి కార్యకర్తలు

**ములుగు, నవంబర్ 8 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అమలుచేసిన పథకాలకు ఆకర్షితులైన పలు పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని ములుగు మండల ఎన్నికల ఇన్‌ఛార్జి డాక్టర్ రవీందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నతిమ్మాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి గ్రామ సర్పంచ్ హంస మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి రవీందర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని, ఈ ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర యూత్ ఐకాన్ జుబేర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల డిపాజిట్ గల్లంతు చేస్తాం

**ములుగు, నవంబర్ 8 (ప్రభాతవార్త):** ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో గజ్వేల్‌నుంచి పోటీచేసే కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు లేకుండా చేస్తామని ములుగు మండల ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ పెరియాల రవీందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం ములుగులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు పోటీ చేసి నియోజకవర్గం అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నారని, అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నేడు గజ్వేల్‌లో కెసిఆర్ నామినేషన్ ఉన్నందున ములుగు మండలం నుండి బైక్‌లు, వాహనాలలో భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, మైనార్టీ రాష్ట్ర యూత్ విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, రైతు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, చికెన్ బాల్‌రెడ్డి, విలాసాగర్, బాలరాజు, బిసిసెల్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రజక సంఘం సమావేశానికి తరలివెళ్లిన రజకులు

గజ్వేల్‌కు తరలివెళ్తున్న మర్కుక్ మండల రజక సంఘం నాయకులు

**మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్‌లోని ప్రజ్ఞాగార్డెన్‌లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రజక ముఖ్య నేతల సమావేశానికి మర్కుక్ మండలం నుండి రజకులు పెద్దఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధి కోసం కృషి చేసిన పార్టీలకు మద్దతు తెలుపుతామని అన్నారు. రజకులను గౌరవించడంతో పాటు ప్రతి మండలకేంద్రంలో రజక సంఘం కమ్యూనిటీ భవనాలు, రజక వృత్తి నిర్వహిస్తున్న వారికి ద్విచక్ర వాహనాలు, మహిళా రజకుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన రజకులు అందరికీ రూ.5వేల పెన్షన్, రజక కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రతినెలా భృతి రూ.5వేలు, రజక విద్యార్థుల కోసం ప్రత్యేక గురుకురాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాజు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపి కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ

**కొండపాక, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఎంపిపి ర్యాగల్ల సుగుణ దుర్గయ్య తండ్రి ర్యాగల్ల సోమయ్య 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎంపిపి కుటుంబ సభ్యులను మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను ఆడిగి తెలుసుకొని ఓదార్చరు. మనోధైర్యంగా ఉండాలని సూచించారు.

## బిఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి

**లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవి రవీందర్**

**కొండపాక, నవంబర్ 8, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలం ముద్దపూర్ గ్రామంలో రిప్పల సా ్వమి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ తరపున ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, సర్పంచులు కర్రోళ్ల కనకయ్య, కిరణ్ కుమార్‌చారి, బచ్చలి మహిపాల్, దశరథం, కొల శ్రీనివాస్, వైస్ ఎంపిపి సోమి భగవత్, కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ లక్షణరాజు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నరేందర్, మిట్టపల్లి రుషి, శ్రీకాంత్‌రెడ్డి, కందూరి ఐలయ్య, మాజీ సర్పంచ్ ఐలం శివ, ఈగ సా ్వమి, దేవి నర్సింలు, రాజలింగం, కొల రవీందర్, ఉపేందర్, చిన్న వెంకన్న, పెద్ద వెంకన్న, కిషన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ముద్దపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## 'ఆరు గ్యారంటీ'లతో అధికారం హస్తగతం

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి**

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలతో తెలంగాణలో అధికారం హస్తగతం అవుతుందని ఆ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్‌లో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి ఇంటింటికి తిరుగుతూ చేయి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరుగ్యారంటీ పథకాలను వెంటనే అమలుచేస్తామన్నారు. అంతకు ముందు స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి జన్మదిన కేక్‌కటింగ్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హన్మంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మాజీ కొండపోచమ్మ చైర్మన్ బత్తుల మల్లేశం, నాయకులు సర్దార్‌ఖాన్, అలిరాజపేట సర్పంచ్ మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్థన్‌రెడ్డి, చెరుకు లక్ష్మారెడ్డి, గాల్‌రెడ్డి, గుబ్బ శ్రీనివాస్, అజీజ్, అబ్బూ,పాసుగంటి రాజు, బ్రహ్మాచారి, బీరయ్య, కొంతం నర్సింలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నామినేషన్‌కు భారీఎత్తున తరలిరావాలి

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** నేడు(గురువారం) కెసిఆర్ బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు తరలిరావాలని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బట్టు సుధాకర్‌రెడ్డి, పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బుధవారం వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటువేసి మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరిక

బిజెపిలో చేరిన గోపాల్‌పూర్ బిఆర్ఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, నవంబర్ 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మునిగడప మధిర, గోపాల్‌పూర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి కండువాను కప్పుకున్నారు. చ

# కాంగ్రెస్‌లో చేరిన చిల్వర్ వార్డు సభ్యులు

చిల్వర్ పంచాయితీ వార్డు సభ్యులను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా

**అల్లాదుర్గం, నవంబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో మండలంలోని చిల్వర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పంచాయితీ వార్డు సభ్యులు పోతురాజు, కోటమ్మ శంకరయ్య, మేతరి వినోద భూమయ్య, కార్యకర్తలు బట్టల మాణిక్‌రెడ్డి, సిద్దారెడ్డి, పల్లెగడ్డ సనన రామయ్య, బోయిని లక్ష్మయ్య, పెద్దగుండ్ల బీరయ్య, వట్టిపల్లి శంకరయ్య, బేగరి లింగయ్య, యం మొగులయ్యలకు దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సిడబ్బుసి సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ తన హయాంలోనే నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధి కానవస్తోందని గుర్తు చేశారు. తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సుభాష్‌రావుర దేశ్‌పాండే, బలరాం, కొంక శ్రీశైలం, అంజాగౌడ్, సదానందం, రాజాగౌడ్, కిరణ్‌కుమార్, ఎం పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్ కుర్మాకు బిఎస్పి బి ఫాం అందచేస్తున్న పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద్‌రావు

## ప్రవీణ్‌కుమార్‌కు బిఎస్పీ బి ఫాం

**సదాశివపేట, నవంబరు 8, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభకు పోటీ చేసేందుకు బిఎస్పి పార్టీ బి ఫాంను ప్రవీణ్‌కుమార్ కుర్మాకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద్‌రావు బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య చేతుల మీదుగా అందచేశారు. నామినేషన్ దాఖలు చేసి సంగారెడ్డి శాసన సభ స్థానం నుంచి శాసన సభ మెట్లు ఎక్కాలని నాయకులు ప్రవీణ్‌కుమార్ కుర్మాకు సూచించారు.

## సంగారెడ్డి సభకు తరలిన బిఆర్ఎస్ నేతలు

**కొండాపూర్, నవంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన బిఆర్ఎస్ బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరు కానుండటంతో మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ పటనం మాణిక్యం, గ్రంథాలయ శాఖ అధ్యక్షులు పట్ల నరహరిరెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం విఠల్, జడ్పీటిసి పద్మావతి పాండురంగం, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, డాక్టర్ శ్రీహరి, మన్‌బిన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖిం, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ శ్రేణులు

బిఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద గౌడ్ ఆధ్వర్యంలో తరలుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

**సదాశివపేట, నవంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన బిఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో 100 బైకులపై పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. ఈ సందర్భంగా పెద్ద గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ వస్తోందన్నారు. సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌ను ఈ మారు శాసన సభ మెట్లు ఎక్కేలా ఆశీర్వదించనున్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు

పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

**జహీరాబాద్, నవబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని హమాలీ కాలనీ, హౌజింగ్ బోర్డు కాలనీల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి చంద్రశేకర్ ఎన్నిక ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, ఎంపి రాములు యాదవ్, ఎండి ఖాజా మియా, ఖండెం నర్సింలు, జి భాస్కర్, రాజశేఖర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### -పార్టీ కార్యకర్తలకు జైపాల్‌రెడ్డి పిలుపు

బిజెపి బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిసిసిబి చైర్మన్ ఎం జైపాల్‌రెడ్డి

**జహీరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శాసన సభ తలుపులు తట్టేలా చూడాల్సిన అవసరం ప్రతి పార్టీ కార్యకర్తపై ఉందని బిజెపి నేత, డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నియోజకవర్గ బూత్ ప్రెసిడెంట్, శక్తి కేంద్ర ఇంచార్జిలతో ప్రత్యేకంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జైపాల్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి రామచందర్ రాజనర్సిం హాలు హాజరై ప్రసంగించారు. జహీరాబాద్ గడ్డపై కాషాయ జండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్, అసెంబ్లి ఎన్నికల ప్రభారీ మహాదేవ్ పాటిల్, అసెంబ్లి ప్రభారీ నటరాజ్ గౌడ్, ఆయా నియోజకవర్గాల బిజెపి పదాధికారులు, జిల్లా, మండలాల నాయకులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 8, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికారర సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ఇంచార్జి న్యాయమూర్తి జె సుదర్శన్ సూచలన మేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి మాత శిశుమందిర విద్యాలయంలో బుధవారం న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హనుమంతరావు అవగాహన సదస్సులో పాల్గొని పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాల్సిన అవసరం ఉందని, క్రమ శిక్షణతో భవిష్యత్తు బంగారు బాటలో పయనించడం తథ్యమన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న దామోదర్ రాజనర్సింహా

## వెంకటేశ్వర ఆలయంలో కాంగ్రెస్ అభ్యర్థి పూజలు

**అల్లాదుర్గం, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో కొలువున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుదవారం కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు అల్లాదుర్గంకు వచ్చిన సందర్భంగా ముందుగా వెంకన్న ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీలామ్ కోట ప్రవీణ్ శర్మ వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు దామోదర్ రాజనర్సింహాకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సుభాష్‌రావు దేశ్‌పాండే, కొంక శ్రీశైలం, బలరాం, సదానందం, కురుమ మహేష్, కర్రోళ్ల బేతయ్య, నాగిశెట్టి, బాలకిషన్, ఎస్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ నాయకత్వంలో వడ్డెరుల అభివృద్ధి

### -ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు



ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలను సన్మానిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

**రామచంద్రాపురం, నవంబరు 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలోనే వడ్డెరుల అభివృద్ధి సాధ్యమైందని పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ భూపాల్‌రెడ్డిలు అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, మాజీ చైర్మన్‌లు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతి తెలంగాణ ఏర్పాడ్డాకే కోట్లాది రూపాయలు వ్యయం చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో కొనసాగినట్లు వారు గుర్తు చేశారు. కొనసాగుతున్న అభివృద్ధి ముందుకు సాగేందుకు బిఆర్ఎస్‌కు మరో మారు అవకాశం కల్పించాల్సిన అవసరం ప్రజలపై ఉందని వారు పేర్కొన్నారు. పట్టణంలోని అశోక్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆక్సీలరీ కార్మికుల సమావేశానికి వారు హాజరై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్లు అంజయ్య, శంకర్‌యాదవ్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యఓఉలు పరమేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎస్పీ అభ్యర్థిగా జంగం గోపి తరపున నామినేషన్

బిఎస్పీ అభ్యర్థి జంగం గోపి తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న బిఎస్పీ నాయకులు

**జహీరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా జంగం గోపి తరపున ఆ పార్టీ నాయకులు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి జంగం గోపి మద్దతు దారులు నామినేషన్ వేశారు. మరో మారు జంగం గోపి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.

### నామినేషన్ వేసిన మోగుడంపల్లి ఆశప్ప

తెలంగాణ జన సమితి తాలుకా కన్వీనర్ మొగుడంపల్లి ఆశప్ప బుధవారం స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికై నామినేసన్ దాఖలు చేశారు. రాష్ట్ర స్థాయిలో టీజేఎస్ కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో జహీరాబాద్ స్థానం కాంగ్రెస్‌కు కేటాయించారు. మరో ఇద్దరు సజ్జాపురం రమేష్, శివశంకర్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి నామినేషన్‌లు అందచేశారు. గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు.

## అన్నపూర్ణ పథకంతో అందరికి సన్నబియ్యం

**ఝరాసంగం, నవంబరు 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అన్న పూర్ణ పథకంలో అందరికి సన్నబియ్యం పంపిణి చేస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. మండలంలోని మాచ్‌నూర్ గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, రైల్వేబోర్డు సభ్యులు షేక్ ఫరీద్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జడ్పీటిసి వినీల నరేష్, రైతు బంధు అధ్యక్షులు సుభాష్ రావ, సొసైటీ చైర్మన్ గౌస్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల మాణిక్యం, ఆకుల గుండు పాటిల్, సురేష్ తదితరులకు మాణిక్‌రావు పార్టీ కండువా కప్పి కారెక్కించుకున్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు



రోడ్ షో నిర్వహిస్తున్న ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

## కందిలో చౌరస్తాలో మంత్రి రోడ్ షో

**కంది, నవంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాకి వెళుతున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మండలంలో బిఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. కంది చౌరస్తాలో మంత్రి కేటిఆర్ రోడ్ షో నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్, ఎంఎస్ఐ డిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కృష్ణగౌడ్, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అందోలు బిఆర్ఎస్ అభ్యర్థిగా కాంతికిరన్ నామినేషన్ దాఖలు

అందోలు బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న చంటి క్రాంతికిరన్

**జోగిపేట, నవంబర్ 08, ప్రభాతవార్త:** అందోలు అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ తరపున చంటి క్రాంతికిరన్ బుధవారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. మొదటి సెట్టు నామినేషన్‌ను ఆయన దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఈ సారి అందోలులో ఎన్నికలు అందోలు ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య జరుగుతున్న పోరు అని ఆయన వర్ణించారు. అందోలు ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేశానని, తాను చేసిన సేవలే నన్ను మరోసారి గెలిపిస్తాయని అన్నారు. బిఆర్ఎస్ గాలి వీస్తుందని, కేసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధిసంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్షఅని అన్నారు. ఆయనవెంబడి ట్రేడ్‌ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మెన్ మఠం భిక్షపతి, డిసిసిబి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి, రేణుకా ఎల్లమ్మ ఎత్తిపోతల పథకం చైర్మెన్ లింగాగౌడ్‌లు ఉన్నారు.

## కార్యకర్తరల నిర్ణయమే నా నిర్ణయం

### రెండు రోజుల్లో భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తా: టీపీసీసీ ఉపాధ్యక్షులు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టరు పి.సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, మనూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** కార్యకర్తల నిర్ణయమే నా నిర్ణయం రెండు రోజుల్లో కార్యచరణం ప్రకటిస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో మా ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కిష్టారెడ్డి సంజీవరెడ్డి అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయం మేరకే నా నిర్ణయం ఉంటుందని తన తండ్రి స్వర్గీయ కిష్టారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలో 40 వేల కుటుంబాలకు తన కుటుంబంగా భావించడం జరిగింది. డీసీసీ ప్రదాన కార్యదర్శి పి.చంద్రశేకర్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పండరినా థ్‌రావు, షాదుల్లా, అల్కారి సత్యనారా యణ, నాగన్న, కౌన్సిలర్లు వివేకనంద, దా రం శంకర్‌సేట్, సద్దాం, అన్వేష్‌రెడ్డి, హన్మండ్లు, యాదవరెడ్డి, న్యావాది సంగ న్న, పండరిరెడ్డి, రాజు, శంకర్ ముదిరాజ్, అశోక్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, దిగంబర్‌రెడ్డి, వినోద్‌పాటిల్, బ్రాహ్మనందరెడ్డి, శేరి రాజు, సిద్దిరెడ్డి, బిరాదర్ దత్తు, గుండేరావుపాటిల్, నర్సింలు, పరశురాం, చౌహన్, మాజీ జడ్పీటీసీ రవికుమార్, సచిన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి

మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న సుధీర్‌కుమార్

**జహీరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చింతల్ ఘట్ సుధీర్‌కుమార్ తన అనుచరులతో (కోహీర్ మండల మాజీ ఎంపిప జంపాల అనిత, తెలంగాణ విద్యార్థి పరిషత్ నియోజకవర్గ అధ్యక్షులు సంపత్, నాయకులు కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రవికుమార్, టిజివిపి నాయకులు ప్రణయ్, సునీల్, కన్న తదితరులు) కలిసి బుధవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బిజెపి నాయకులకు మంత్రి హరీష్‌రావు పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి దళితుల వ్యతిరేక పార్టీ అని మండిపడ్డారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ స్రవంతి అరవిందర్‌రెడ్డి, కోహీర్ మండల నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నామరవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అందోలు అసెంబ్లీకి ఐదు మంది నామినేషన్లు

**జోగిపేట, నవంబర్ 08, ప్రభాతవార్త:** బుధవారంనాడు మొత్తం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు అందోలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. ఇందులో బిఆర్ఎస్ తరపున చంటి క్రాంతికిరన్ రెండు సెట్లు నామినేష్ వేయగా, బిఎస్పి నుంచి ము ప్పారం ప్రకాశ్, ఐబిపి తరపున కాసాల పవన్, స్వతంత్ర అభ్యర్థి గా పొటిగల్ల మోహన్, స్వతంత్ర అభ్యర్థి గౌని క్రిష్ణ రెండో సెట్టు నామినేషన్లను దాఖలు చేశారు.

ఖేడ్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం.భూపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలుచేస్తున్న దృశ్యం

## చేసిన అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయి

### ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, మనూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజవర్గానికి తాను చేసిన అభివృద్ధి పనులే తనకు మూడోసారి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపిస్తారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో రహామన్ ఫంక్షన్ హాల్ నుంచి నియోజవర్గంలోని ఆయా మండలాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అభివాదం చేస్తూ ఏర్పాటు చేసిన వాహనంపై కూతురు శ్రేయరెడ్డితో కలిసి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం రహామన్‌ఫంక్షన్ హాల్‌నుంచి శివాజీచౌక్, బసవేశ్వర చౌక్, రాజీక్ చౌక్ మీదుగా భజ భజంత్రీలతో భారీ సంఖ్యలో వెళ్లి ఎన్నికల రిట రిన్గ్ అధికారి ఎన్.వెంకటేష్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ రుబినా నాజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జీ, జడ్పీటీసీలు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, రాజునాయక్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,విఠల్‌రావు,మేత్రీపందరి , గంగారాం, మోహన్‌రెడ్డి, రమేష్‌చౌహన్,సత్యంసేట్,జగన్‌చారి, పండరి యాదవ్ పాల్గొన్నారు.

## ఖేడ్‌కు తరలి వెళ్తున్న గులాబీ శ్రేణులు

**మనూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే బారస అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడిన బుదవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా మనూరు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు, ఎంపీపీ కోంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, యువత అధ్యక్షులు బిరాదర్ శివశంకర్, సర్పంచ్‌లు విఠల్‌రావు పాటిల్, అనిత సుధాకర్, నాగప్ప మాలిపటేల్, రాజేందర్‌రావు, నర్సింలు, సంజీవులు ఎంపీటీసీ రాజశేఖర్,రాజు, నాయకులు నాగేందర్, చంద్రకాంత్, గుండన్న, అష్జల్, మన్నాన్, మల్లేష్, శరనప్ప, దుల్‌గోండ, గాల్‌రెడ్డి, సిద్దారెడ్డి, గడిల విఠల్, తదితరులు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో కారెక్కుతున్న కాంగ్రెస్ నేతలు

**సదాశివపేట, నవంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని నిజాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు (50) మంది బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో మాజీ సర్పంచ్ జన్నూరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బుచ్చయ్య, కొత్త గొల్ల ప్రభాకర్, నాగయ్య, అంజయ్య, ప్రభు, యాదమ్మ, ఉడుముల్ల మహేష్, ఉడుమల శ్రీనివాస్, మంగలి బాలరాజ్, అంజయ్య, వినయ్‌లు కారెక్కారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలను చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి మరో మరు బిఆర్ఎస్‌కు అధికారం అప్పగించాల్సిన అవసరం ఉందని, బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, నిజాంపూర్ ఎంపిటిసి మాధవరెడ్డ, గ్రామ కమిటి అధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచ్ కరుణాకర్, రాజశేఖర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

పట్టణంలో కూరగాయల బండి వద్ద ఎన్నికల ప్రచారం చేస్తున్న అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు పార్టీ నాయకులతో కలసి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ఆయా కాలనీలతో పాటు జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న దుకాణ సముదాయాలు, కూరగాయల బండి, టీ కొట్టుల వద్ద ఎమ్మెల్యే ప్రచారం నిర్వహిస్తూ పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ, అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు పట్టణంలోని శ్రీ భవాని మాత ఆలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కాంగ్రెస్‌లో చేరిన పెద్దగోపులారం బిఆర్ఎస్ నేతలు

**మునిపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దగోపులారం బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గొర్రెగట్టు గోపులారం ఎంపిటిసి పండు బుర్కలా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు బుర్కలాల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

ముునిపల్లి గ్రామ గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల వీరన్న పాటిల్, మాజీ టిడిపి అధ్యక్షులు ఎల్గోయే అంజన్న, మాజీ వార్డు సభ్యులు ఎస్ మహేందర్, మధిర నరసింహులు, బోయిని శివన్న, బిజెపి నాయకులు నరసింహా చారి, నాగులపల్లి రాములు, చెవుల